దయ్యాలున్నాయా? ఉన్నాయని నమ్ముతూ ఉలిక్కిపడేవాళ్లు ఉన్నారు.
అదంతా భ్రమ, బూటకం అని వాదించేవాళ్లూ ఉన్నారు.
దేవుడు ఉన్నాడని మీరు నమ్మితే .. దయ్యాలు కూడా ఉన్నాయని నమ్మితీరాలని కొందరు వాదిస్తుంటారు.
మరి వైద్యరంగ నిపుణులు ఏమంటున్నారు? దయ్యాల గురించి వారి మనోగతం ఏమిటి?
అది బలమా? బలహీనతా?
మూఢనమ్మకమా? మనసు చేసే ఇంద్రజాలమా?

కవర్ స్టోరీ



# దయ్యం.. భయ్యం..

దేవుడు.. దయ్యం.. దాదాపుగా అన్ని మతాలు ఒకదాన్ని మంచికి, రెండోదాన్ని చెడుకు చిహ్నంగా భావిస్తాయి. ఈ రెండిటి ఉనికిని బలంగా నమ్మేవాళ్లు ఉన్నట్టే, దానిని వ్యతిరేకించే వాళ్లూ ఉన్నారు. చనిపోయిన మనవారి ఆత్మలు మన మధ్యే తిరుగుతూ ఉంటాయని చెప్పేవాళ్లు, వాళ్లతో సంభాషించామన్న వాళ్లు మనకు ఎదురుపడుతుంటారు. కానీ, హేతువాదులు దీనిని నిర్ద్వంద్వంగా కొట్టిపారేస్తారు. సైన్సు, ఆత్మపైన నమ్మకం అనేవి కలిసి ప్రయాణించవు. ఆత్మలు ఉన్నాయా అనే అంశానికి సంబంధించిన చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. అసలు దయ్యాలకు సంబంధించి వైద్యరంగంలో వివిధ రంగాలకు చెందిన నిపుణుల అభిప్రాయాలు వేర్వేరుగా ఉన్నాయి.

... డాక్టర్ పార్థసారథి చిరువోలు